## గ్రామ సచివాలయాలు తనిఖీ



**సైదాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త** : మండలంలోని వేములచేడు, అనంత మడుగు, లింగసముద్రం గ్రామాల్లో ఉన్న సచివాలయాలను ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి సందర్శించారు. ఈ సంద ర్భంగా హాజరు పట్టికలను పలు రికార్డుల ను తనిఖీ చేశారు. ముఖ్యంగా సిటిజన్ ఈకేవైసీ సర్వే, పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై పలు సూచనలు అందిం చారు. గ్రామ సచి వాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

## వంగవరపును పరామర్శించిన ప్రసన్న



**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు వంగవరపు విజయసేనారెడ్డి సతీమణి వంగవరపు ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే.. ఈ మేరకు బుధవారం మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయసేనారెడ్డిని ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు, జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, జిల్లా విజయ డెయిరీ ఛైర్మన్ రంగారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాదాకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యాక్టివ్ విభాగం జిల్లా కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆదిపరెడ్డి, డీజేఆర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో బాధితులకు అండ



**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పం చాయతీ బండారుమాన్యంలో ఉన్న తుపాను పునరవాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ద్వారా అంద జేసిన దుప్పట్లు పరుపులను పడుగు పాడు టీడీపీ ఇన్‌చార్జి జెట్టి మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ తుపాను ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ మేరకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వరద బాధితులు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దారపనేని శ్రీనివాసులునాయుడు, పడుగుపాడు టీడీపీ అధ్యక్షుడు బత్తల రమేష్ యాదవ్, కూటమి నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, మనోహర్, వినోద్, గ్రామ రెవెన్యూ అధికారి నవీన్, తదితరులు ఉన్నారు.

## మెంధా తుఫాన్‌తో కొట్టుకుపోయిన పంగిలి డైవర్షన్ రోడ్డు

..రాకపోకలకు ప్రజల ఇబ్బందులు..ఉధృతంగా ప్రవహిస్తున్న కొండేరు వాగు



**రాపూరు, అక్టోబరు29ప్రభాతవార్త** : మెంధా తూఫాన్ ప్రభావంతో వెలుగొండల నుండి పెద్ద ఎత్తున నీరు కొండేరుకు వస్తుండటంతో పంగిలి గ్రామానికి వెళ్లేందుకు బ్రీడ్జి నిర్మాణంతో తాత్కాలికంగా వెసిన డైవర్షన్ రోడ్డు పైపులతో సహా కొట్టుకుపోయింది. దీంతో గ్రామానికి వెళ్లేందుకు రాకపోకలు స్థంబి ంచాయి. కొండేరు వాగు ఉధృతంగా ప్రవహి స్తుండ టంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఎవరన్నా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు పోతూ ఈ రోడ్డుపై ప్రవహిస్తున్న నిళ్లలో దిగితే వాగు ప్రవాహానికి వారు కొట్టుకుని పోయే ప్రమాదం వుందని వారు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వాగు వద్ద ప్రజలు దిగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వర్షపునీటితో ఇబ్బందులు



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ప్రజా శ్రేయస్సే పరమావధిగా సేవలందిస్తున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, విలుకానిపల్లి పంచాయతీ సర్పంచ్ గోపిరెడ్డి పావని ఆధ్వర్యంలో అధికారులు సకాలంలో స్పందించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో విలుకా నిపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం, ఏకే నగర్ ఎస్టీ కాలనీలలో పూరి గుడిసెల్లో వర్షపు నీరు చేరిందని సమాచారం అందగానే సర్పంచ్ గోపిరెడ్డి పావని, పంచాయతీ కార్యదర్శి మురళి, విఆర్ఓ మహేష్, మహిళా సంక్షేమ అధికారి సంయుక్త, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యాంసుందర్, అంగన్వాడి ఆశా టీమ్‌తో కలిసి సదరు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబాలను లక్ష్మీపురం అంగన్వాడి సెంటర్‌లో తాత్కాలిక పునరావాసం ఏర్పాటు చేసి, అవసరమైన భోజన వసతులు కల్పించారు. బాధితులకు ధైర్యం చెప్పి, పంచాయతీ తరఫున అన్ని విధాల సహాయం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి, గ్రామ తెలుగుదేశం నాయకులు గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

## కూలిపోయిన నలదలపూరు బారన్



**వలేటివారిపాలెం అక్టోబరు 29 ప్రభాతవార్త** : మొంతా తుఫాన్‌కు మండలంలోని పలు గ్రామాలో పొగాకు బారన్‌లకు నష్టం వాటిల్లింది. కాకర్లపాలెంకు చెందిన నల్లబోతుల అంకయ్య బారన్ గోడ కూలి, పక్కనే ఉన్న బంకుపైన పడడంతో బంకు నేల మట్టమైంది. దీనితో యజమాని ముతకని రామయ్య లబోది బోమంటున్నారు. బంకులోగల సరుకులు, వస్తువులు సర్వం కోల్పోయానని దాదాపు రూ.70వేలకిపైగా నష్టం వాటిల్లిందని వాపోతున్నారు. అదేవిదంగా నలదలపూరుకి చెందిన బక్కముం తల వెంకమ్మ బారన్ సైతం కూలిపోయింది. ఉప్పలపాడుకి చెందిన వింజం సూరయ్య గోడ సైతం పడిపోయింది.

## తుఫాన్ ప్రభావంతో వ్యక్తి మృతి ..ఆదుకోవాలన్న వీర మహిళ



**రాపూరు, అక్టోబరు29ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూ రు పంచాయితీ పరిధిలోని నవాబుపేట అరుం ధతీయ వాడలో తూఫాన్ ప్రభావంతో గార్లపటి వెంకటే శ్వర్లు(50) మృతి చెందినట్లు జనసేన వీర మహిళ కొండా పురం కస్తూరి తెలిపారు. మృతుడు నెల్లూరులో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటడని, గత కొద్ది రోజులుగా వర్షాల కారణంగా తన సోదరి ఇంట్లో వుంటూ వచ్చాడన్నారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన గుండె పోటుతో మృతి చెందడన్నారు. మృతునికి ఇద్దరు కూమారులు వున్నారని, సోంత ఇళ్ళు కూడా లేద న్నారు. ఈ విషయాన్ని గ్రామ రెవెన్యూ అధికారికి, తహశిల్దార్‌కు తెలియచేసామని తెలిపారు. అధికారులు స్పందించి, ప్రభుత్వానికి నివేధిక పంపి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె కోరారు.

## వరదభాదితులకు మనుబోలు జనసేన పార్టీ ఆహారపొట్లాలు పంపిణి



**మనుబోలు అక్టోబర్ 29 ప్రభాతవార్త** : మనుబోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు పెనబాల ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని వరద బాధితులకు మరియు పారిశుద్ధ్య కార్మికులకు వైద్య సిబ్బందికి బుధవారం నాడు సుమారు 100 మందికి పైగా ఆహారపొట్లాలను పంపిణి చేశారు. అంతే కాకుండా గత మూడు రోజుల నుండి స్థానిక జనసేన నాయకులు వరదబాధితులకు అసరాగా ఉంటు వారి సొంత నిధులతో వారికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. మండలంలోని పునరావాస కేంద్రంలో ఉన్న వారందరు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జాకీర్ ఖాదర్‌వలీ, నీటితీరువ మెంబర్ మహేష్, ఉదయ్‌కిరణ్, బాబు తదితరులున్నారు.

## జేసీబీతో ముంపు నీటిని తరలింపు



**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ సాలుచి ంతల సెంటర్‌లో ఉన్న లేఅవుట్‌లో వర్షపునీరు చేరి చుట్టుపక్కల గృహాలకు ఇబ్బం దికరంగా ఉండ డంతో సమాచారం తెలుసుకున్న జొన్నవాడ దేవస్థాన ఛైర్మన్, గ్రామదత్తత నాయకుడు తిరువ యారు అశోక్‌రెడ్డి యుద్ధప్రాతిపదికన జేసీబీ తెప్పిం చి ఆ ప్రాంతంలో ఉన్న నీటిని కాలువలోకి పంపిం చేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతో ఆ ప్రాంతవాసులు అశోక్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, ముస్లిం మైనార్టీ నేతలు జహంగీర్, జమీర్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

## రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలి




**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీసీహెచ్ఎస్ ఏకే పరిమళ ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. మొంథా తుపాను ప్రభావం కారణంగా ఆస్పత్రి పరిసరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వార్డులోని మహిళా రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో వైద్యసేవలు ఎలా ఉన్నాయి. సకాలంలో అందుతున్నాయా లేదా .. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే ఇన్‌పేషెంట్ల జాబితాను మరింత పెంచాల న్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో చేస్తున్న వైద్యసేవలపై వచ్చే రోగులకు మరింత నమ్మకం కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆస్పత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకునేలా తగు చొరవ తీసుకో వాలన్నారు. ల్యాబ్‌లో చేస్తున్న పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సూపరిం టెండెంట్ లీలావతికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, హెడ్ నర్సు ప్రసూనలత, ఫార్మాసిస్ట్ నరసింహులు, తదితరులు ఉన్నారు.

## నేడు కోటి సోమవారం



**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రథమ కోటి సోమవారం పర్వది నాన్ని పురస్కరించుకుని గురువారం స్వామివారికి మహన్యాస పూరక ఏకాదశ రుద్రాభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరా మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వరద బాధితులను ఆదుకునేందుకు కృషి



**సీతారామపురం అక్టోబర్ 29 ప్రభాతవార్త** : రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా సీతారామపురంలోని కురువ వీధిలో బండి రోశమ్మ ఇంటి ప్రహరీ గోడ కూలింది. ఇంటిలోపల గోడ కూడా పాక్షికంగా దెబ్బతిని పడే స్థితిలో ఉన్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు లక్ష రూపాయాల నష్టం వాటిలిందని బాధి తురాలు వాపోయింది. తురకపాళెంలోని షేక్, గౌసియా ఇంటి గోడతో సహా ఒకవైపు రూంకు ఉన్న రేకుల ఇండ్లు కూలిపోయింది. దీంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 2.50 లక్షల రూపాయాల నష్టం కలిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదృష్ట వశాత్తు ఈరెండు ప్రమాదాలు జరిగే సమయంలో ఎవ్వరు అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కేవలం ఆస్తినష్టం మాత్రమే వాటిల్లిందని ఎటువంటి ప్రాణనష్టం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు. ఈరెండు ప్రమాదాలను తహసిల్దారు షేక్. ఫజిహా ,ఇంచార్జి ఎంపిడిఓ చంద్రశేఖర్, హౌసింగ్ వర్క్ ఇనస్పెక్టర్ చెన్నారాయుడు, పరిశీలించారు. ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.

## ప్రమాదపుటంచున చెరువులు..!



**వింజమూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త** : మొంథా తుఫాన్ ప్రభావంతో వింజమూరు మండలంలో ఉన్న 31 చెరువులకు గాను 17 చెరువులు పూర్తిగా నిండినట్లు 12 చెరువులకు 75 శాతం నీరు చేరినట్లు, మరో రెండు చెరువులకు 25 శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ డీఈ రమణారావు తెలిపారు. బుధవారం ఇరిగేషన్ డీఈ రమణారావు, ఏఈలు మహేంద్ర, శ్రీనివాసరావు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డితో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊటుకూరు, జువ్విగుంటపాలెం చెరువులు, ప్రమాదపుటంచున ఉన్నాయని, జువ్విగుంటపాలెం చెరువు అలుగు సమీపంలో బండ్ల బాట వద్ద నీరు బయటకు వస్తుందన్నారు. యుద్ద ప్రాతిపదికన చెరువు కట్టకు మరమ్మత్తులు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఊటుకూరు చెరువు కట్ట బలహీనంగా ఉందని తొమ్మిది లక్షల రూపాయలతో ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతంలో మట్టిని తోలి చదును చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. నల్లగొండ బొడ్డు వాగు చెరువు, చంద్రపడియ చెరువు, బుక్కాపురం చెరువు, మలపరాజు వాగు చెరువు, శంఖవరం చెరువు, ఊటుకూరు ఊర చెరువు, తక్కెళ్ళపాడు చెరువు, రావిపాడు పెద్ద చెరువు, కాటేపల్లి పెద్ద చెరువు, తమీద పాడు వద్ద చెరువు, బాడవ చెరువు, ఇర్ల చెరువు, నల్లగొండ ఊర చెరువు, కాటేపల్లి ఊర చెరువు, రావిపాడు ఊర చెరువు, బత్తిన వారిపల్లి పెద్ద చెరువు, బొమ్మరాజు చెరువులు పూర్తిగా నిండాయన్నారు. ఎర్రబల్లి పాలెం పెద్ద చెరువు, వింజమూరు పాత చెరువు, రామలింగారెడ్డి పెద్ద చెరువు, ఎర్ర చెరువు, అంకాలమ్మ చెరువు, గుండె మడగల, ఏకమ్మ చెరువు, జువ్వుగుంటపాలెం, మిట్ట చెరువు నంది గుంట, ఏకిస్తిపురం పెద్ద చెరువు, ఏకిస్తీపురం గ్రామ చెరువు, నందిగుడి వాగు ఊటుకూరు పెద్ద చెరువు, చింతలపాలెం చెరువు, చాకలి కొండ చెరువులు 75 శాతం నిండాయని తెలిపారు. మోట చింతలపాలెం చెరువు, ఓబులమ్మ చెరువులకు 25శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. వారి వెంట ఏగినేని శ్రీనివాసులు రైతులు ఉన్నారు.

## ఉధృతంగా పారుతున్న వాగులు రాకపోకలకు అంతరాయం



**కలిగిరి, అక్టోబర్29, ప్రభాతవార్త ;** మోధీ తుఫాన్ వల్ల నారుమళ్లు దెబ్బతినగా , వాగులు ఉధృతంగా పారుతుండడంతో రాకపోకలకు అంతరాయం ఎర్పడుతుంది. వానలు ఆగిపోయినా నీటిఉధృతిమాత్రం తగ్గడంలేదు. దీనితో బుదవారం కలిగిరి కొండాపురం రోడ్డులో రాకపోకలకు అంతరాయం ఉర్పడింది. దీనితో రెండుమండలాలకు చెందిన ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కలిగిరికి సమీపంలో పారుతున్న ఈ వాగుకు కలిగిరి చిన్నచెరువునీరు చేరుతుంది. చిన్నచెరువు అలుగుపారుతుండడంతో ఈనీరంతా చేరి వాగును దాటనీయడంలేదు. దీనితో ఈరహదారిన వాహనాలు రెండువైపులా నిలబడి పోయాయి. విషయం తెలుసుకున్న అధికారులు వాగును పరిశీలించి జెసిబి సహయంతో వాగులో ఉన్న చెట్లును తొలగించే కార్యక్రమం చేపట్టినా పెద్దవాహనాలుమాత్రమే అవతలికి పోతుండగా ఆటోలు, ద్విచక్రవాహనాలకు ఇబ్బందులు తప్పడంలేదు. వాగులు కిందకు నీరు లాగలేక పోవడంతో పంట పొలాలు సైతం నీరు చేరి చెరువును తలపిస్తున్నాయి.

## దుస్థితిలో సిద్దవరం సచివాలయం పట్టించుకోని పాలకులు



**సిద్ధవరం(రాపూరు), అక్టోబరు29ప్రభాతవార్త** : మండలంలోని సిద్ధవరం గ్రామంలోని గ్రామ సచివాలయం దుస్థితిలో వున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో సచివాలయం లేకపోవడంతో బిసి కాలనీలోని కమ్యునిటీ భవనంలో తాత్కాలికంగా గ్రామ సచివాల యాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇది చిన్న భవనం కావడంతో ఇక్కడ కార్యలయ కార్యక లాపాలకు ఇబ్బందిగా మారింది. దినికి తోడు ఒక్క చినుకు పడితే చాలు ఈ సచివాయం ముందు రోచ్చు, రోచ్చుగా బురదగా మారి ప్రజలు అక్కడికి వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి, కనీసం ఇది గ్రామ సచివాలయం అని చెప్పే సూచిక బోర్డు కూడా లేకుండా వుంది. గ్రామ సచివాలయానికి సౌకర్యంగా వుండే పెద్ద భవనాన్ని సచివాలయానికి కేటాయించడంతో పాటు, సచివాలయం ముందర బాగాన రోచ్చు లేకుండా చర్యలు తీసుకోని సచివాలయం సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వేగూరు కాలువలో గుర్తు తెలియని మృతదేహం



**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరు మండలం లక్ష్మీనారాయణ పురం సమీపంలో ఉన్న వేగూరు కాలువలో సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పురు షుడు మృతదేహం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి, ఎస్సై ఖదిర్‌బాషాలు చేరుకున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పరిశీలించగా లేత గోధుమ రంగు ఫుల్ హ్యాండ్స్ చొక్కా, చొక్కా కాలర్‌పై రిబిలైన్ ఆర్మీ సిన్స్ 1998 అని బ్లూ కలర్ లేబుల్ స్టిక్కర్ ఉంది. వీటితో పాటు నావీ బ్లూ రంగు స్మాల్ చెక్స్ కలిగిన కాటన్ ప్యాంట్ ఉంది. మృతుని జేబులో ప్రభుత్వ ఆస్పత్రికి సంబంధించిన మందులు ఉన్నాయని సీఐ తెలిపారు. ఎవరికైనా ఆనవాలు తెలిస్తే కోవూరు పోలీసులను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోవూరు ఎస్సై తెలిపారు.

## గర్భవతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త** : కోవూరు మండలం వేగూరు ఇనమడుగు గ్రామాల్లో ఉన్న తుపాను పునరావాస కేంద్రాల్లో ఉన్న మహిళలను, గర్భవతులను బుధవారం కోవూరు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో టి. శారద ఆప్యా యంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు ఈ సమయంలో బల వర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడమే కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచిం చారు. ప్రతి పునరావాస కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా, ఐసీడీఎస్ కార్యకర్తలు ఉంటారని వారిచ్చే సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

## జగనన్న కాలనీలో పర్యటించిన కాకాణి పూజిత



**వెంకటాచలం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తుఫాన్ కారుణంగా భారీ వర్షాలకు ఇబ్బంది పద్ద గిరిజనుల కాలనీలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి(కుమార్తె)రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత బుధవారం వెంకటాచలం లోని జగనన్న లే ఔట్లో పర్యటిం చారు. అక్కడ గిరిజనుల ప్రజల సమస్యలను తెలుసుకొని గిరిజన చిన్నారులకు, గిరిజనులకు బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను మా తంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారికి తోడుగా, నేను కూడా సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రజలను నేరుగా కలుసుకొని కష్ట సుఖాలను తెలుసుకుంటూ వారికి అండగా ఉంటానన్నారు. పేదల కోసం ఎండకు, వానకు ఇబ్బందులు పడకుండా జగన్మోహన్ రెడ్డి ఇళ్లు నిర్మించి అందించి ప్రతి గ్రామంలో ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు నేడు తుఫాను లాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. పేదలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం జగనన్న కాలనీలను పూర్తిగా విస్మరించిందన్నారు. కూటమి నేతలు అధికారం ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడటం దారుణమన్నారు. తరువాత అధికారంలో ఉన్న లేక పోయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వైసీపీ మండల పెంచలయ్య, ఎం.వెంకట శేషయ్య, మండల పెంచలయ్య అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులకు స్థానిక నాయకులు చిరు సన్మానం



**మనుబోలు అక్టోబర్ 29 ప్రభాతవార్త** : గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరపలేని వర్షాలకు మనుబోలు మండలంలోని అదికారులు ఎక్కడ ఏ చిన్న సమస్య లేకుండా ఎప్పటికప్పుడు స్పందించి సమర్థవంతంగా మొంథా తుపాన్‌ను ఎదుర్కొనేందుకు స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు మనుబోలు పోలీస్ స్టేషన్ సబ్ ఇనస్పెక్టర్ శివ రాకేష్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ అనిల్‌కుమార్ మనుబోలు మండలం ఎంపిడిఓ జలజాక్షిని, అలాగే మండల డిప్యూటి తహసిల్దారు ప్రదీప్ మరియు మండల విఆర్ఓ నాగార్జునరెడ్డి పంచాయితీ కార్యదర్శి గరుడయ్యని బుధవారం నాడు వారి కార్యాలయాలకు వెళ్ళి ఘనంగా సన్మానించారు. ఏచిన్న సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించినందుకు గాను వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేరెడ్డి పద్మనాభరెడ్డి, మోపూరు ధనుంజయరెడ్డి ,శివుడి రాజాగౌడ్ సాని వెంకటరమణయ్య, సర్వేపల్లి నియోజకర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చిట్టిబాబు, పాడి శివయ్య, రాయల్, మనీ పునోత్ తదితరులు పాల్గొన్నారు.

## టిట్కో గృహాలను పరిశీలించిన ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్



**కావలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు కిట్కో గృహాలలో వర్షపు నీరు చేరడంతో బుధవారం కావలి ఆర్డీవో సన్ని వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ లు టిట్కో గృహాలను పరిశీలించి ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అవస రమైన సహాయక ఏర్పాట్లు తదితర వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ (టిట్కో) సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం చేపట్టాలంటు కూటమి నాయకులకు విన్నపం



**కలువాయి అక్టోబర్ 29ప్రభాతవార్త** : చిన్నపాటి వానలకు సైతం నల్లవాగు పొంగి నాలుగు గ్రా మాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిస్తుం దని త్వరితగతిన వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని మండలంలోని చిన్నగోపవరం, కెసి గోపవరం, పెద్ద గోపవరం, కాలేపాళెం గ్రామా లకు సంబందించిన ప్రజలు బుధవారం ఆ ప్రాం తానికి వెళ్ళిన కూటమి నాయకులకు విన్నవిం చుకున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లవాగు సమీపంలో ఉన్న గిరిజన, హరిజన కాలనీ వాసులు రాత్రంతా బిక్కుబిక్కుమంటు గడపవలిసి వచ్చిందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆసమయంలో వారికి తోడుగా ఉండి స్పందించి తీరుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నాలుగు గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్‌ని వారు కోరారు. ఈ సమస్యను గత ప్రభుత్వం నాయకుల దృష్టికి తీసుకొని వెళ్ళగా స్పందన లేదని, ఈ ప్రభుత్వం హాయంలో అయినా తమ సమస్యను గుర్తించాలని వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ పెరంకొండ మనుహార్, సీనియర్‌నాయకులు పువ్వాడ నరేష్, సుంకు రామకిషోర్, జనసైనికులు గణేష్, శివా, విష్ణు, మహేంద్ర, అజయ్ ,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఆహారం పంపిణీ



**కొడవలూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మండల ంలోని తలమంచి గ్రామంలో తుఫాన్ ప్రభావిత బాధితులకు డి.కె.ఏ ఆస్ట్రియా వారి సహకారంతో సినార్డుసంస్థ ఆధ్వర్యంలో 200 కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా తుఫా న్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శించారు. వృద్ధులకు, చిన్నపిల్లలకు ఆరోగ్యంపై వివరి ంచి సలహాలు సూచనలు అందించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ సంస్థ డైరెక్టర్ జవహర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి సుజిత్ కుమార్, గోపీనాథ్, రాంప్రసాద్, అనూష గ్రామస్తులు పాల్గొన్నారు.

## జలదిగ్బందంలో ఆరు గ్రామాలు నిలిచిపోయిన రాకపోకలు



**మనుబోలు అక్టోబర్ 29 ప్రభాతవార్త** : తుపాన్ తో కురిసిన భారీ వర్షాలతో కండలేరు వరదనీరు వదలడంతో మనుబోలు మండలం వెంకన్నపాళెం ఇసుక చేనుల వద్ద వరద ఉధృతి బుధవారం పెరిగింది. దీనితో వెంకన్నపాళెం పిడూరుపాళెం, బద్దెవోలు, పల్లె పాలెం, కట్టువపల్లి, కొలనుకుదురు, గ్రామాలకు అధికారుల రాకపో కలను నిలిపివేశారు ఈగ్రామాలలో లోతట్టు ప్రాంతాలు జలమయ మైయ్యాయి. విద్యుత్ సబ్‌స్టేషన్ చుట్టు వరద నీరు నిలిచిపోయింది. ఈ గ్రామాల ప్రజలు ఇళ్ళకే పరిమితమైయ్యారు. ఎంపిడిఓ జలజాక్షి, డిప్యూటి తహసిల్దారు ప్రదీప్‌కుమార్, ఎస్ఐ శివ రాకేష్, పరిస్థితులను ఎప్పడికప్పుడు సమీక్షిస్తున్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో తక్షణ సహాయక చర్యలు ప్రారంభం



**సంగం అక్టోబర్ 29 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న మొంథా తుఫాన్ మరియు భారీ వర్షాల ప్రభావం నేపద్య లో ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయాన్ని అందించాలని ఉప ముఖ్య మంత్రి మరియు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకర్గంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్‌కుమార్ సహాయక చర్యలను ప్రారంభించారు. ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలంలోని గాంధీజనసంఘం, మర్రిపాడు, అన్నారెడ్డి పాళెం, ప్రభావిత గ్రామాలలో జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం సీనియర్ నాయకులు చదల వాడ హరీష్‌కుమార్ సూచనల మేరకు మరియు వారి సహకారంతో జనసేన పార్టీ సంగం మండలం సీనియర్‌నాయకులు ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ స్వయం గాప్రజలను పరామర్శించి తక్షణ సహాయక చర్యలలో భాగంగా 2 వందల మందికి ఆహారపొట్లాలు, మంచినీటి బాటిల్స్ అందించారు. 20 కుటుంబాలకు దుప్పట్లు, టార్పాలిన్‌లు ,కవర్లు పంపిణి చేశారు. ఈ సేవా కార్యక్రమంలో సంగం మండలం జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు చల్లా రవీంద్ర, సంగం మండలం చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణ మోహన్, జనసేన పార్టీ అన్నారెడ్డిపాళెం గ్రామ సీనియర్‌నాయకులు దేగల నిరంజన్, సబ్బుభాను, తెలుగుదేశం పార్టీ గాంధీజనసంఘం నాయకులు కృష్ణ, అన్నారెడ్డిపాళెం తెలుగుదేశం నాయకులు మురళీ, సంగం మండలం జనసేనపార్టీనాయకులు వినయ్, వెంకటేష్, ప్రభాకర్, పెద్దఎత్తున జనసైనికులు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యువత అధ్యక్షులు దాడి కిరణ్‌కుమార్ మాట్లాడుతు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారి కి అండగా నిలబడమే నిజమైన నాయకుడు, రాజకీ యమని మా నాయకుడు పవన్‌కళ్యాణ్ నిరూపిస్తున్నారని అన్నారు. ఆయన మార్గదర్శకంలోనే ఆత్మకూరు నియోజకర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్‌కుమార్ పయనిస్తున్నారని ప్రతి బాదితుడికి సహాయం అందించే వరకు ఈకార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరిత్యా నేరం



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త :** తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం చట్టరిత్యానేరమని సిఐ శ్రీనివాసులురెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్‌లో ఎస్ఐ సంతోష్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. అనేక మంది చిన్నపిల్లలు 10 వతరగతి చదివే పిల్లలు బైకులపై వెళుతుండగా వారిని ఆపి వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కొంతమంది తల్లిదండ్రులను పిలిపించి వారికి హితబోధ చేశారు. మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇచ్చి ట్రాఫిక్‌లోకి పంపడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వారికి ఏదైనా జరిగితే తల్లిదండ్రులు బాధపడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొన్ని వాహనాలు సీజ్ చేసి వారికి జరిమానాలు విధించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## మొంథా తుపాన్ బాధితులకు బాసటగా ఎస్ఈఐఎల్ ఎనర్జీ

– పైనాపురంలో తుఫాను బాధితులకు ఉచిత ఆహార సరఫరా




**ముత్తుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలం పైనాపురం పంచాయతీ పరిధిలోని చిన్న సంగం మొంథా తుపాన్ పునరావాస కేంద్రం అయిన గ్రామ వైద్య కేంద్రంలో ఉంటున్న తుఫాను బాధిత కుటుంబాలకు ఎంఆర్ఓ స్వప్న వినతి మేరకు ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారు సిఎస్ఆర్‌లో భాగంగా ఉచిత ఆహార (రెండు రోజుల పాటు మూడు పూటల భోజనం) సరఫరా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో కంపనీ సిఎస్ఆర్ ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ కావలి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో నావూరు పెద్దవాగును పరిశీలించిన కాకాణి

– భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు



**పొదలకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని నావూరు పెద్దవాగును బుధవారం మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో తాను నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా నావూరు పెద్దవాగును పరిశీలించడం జరిగిందన్నారు. వర్షాకాలం వస్తే నావూరు, చెన్నారెడ్డిపల్లి, బోగసముద్రం, కొండలరాయుడు కండ్రిగ గ్రామాల ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతారని అన్నారు. చిన్నపాటి వర్షానికే పెద్దవాగు పొంగి రాకపోకలకు అంతరాయం కలుగుతుండడంతో ఈ గ్రామాల ప్రజలు తరతరాలుగా క్షోభను అనుభవిస్తున్నారని అన్నారు. వారి పరిస్థితిని గమనించిన తాను మంత్రిగా 2023లో పెద్దవాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి మూడు కోట్ల 62 లక్షలు మంజూరు చేయించానని చెప్పారు. మూడు నెలల నుంచి ఐదు నెలల లోపల పూర్తి కావలసిన ఈ బ్రిడ్జి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరమైనా ఇప్పటికీ అసంపూర్తిగా ఉందంటే అది ప్రస్తుత పాలకుల అసమర్థత, చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. తాను అధికారంలో ఉన్నా, లేకున్నా 24/7 ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, మందల వెంకటశేషయ్య, రావుల ఇంద్రసేన్ గౌడ్, గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, షేక్ అంజాద్, దాదిబత్తిన విజయభాస్కర్ రెడ్డి, నరసింహులు నాయుడు, కాకు పెంచలయ్య, చొప్ప రమేష్, కట్టా పెంచల భాస్కర్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వద్ద మోకాటి లోతులో వర్షపు నీరు.. విద్యార్థుల ఇక్కట్లు



**దగదర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలోని చింతపు సెంటర్ నందు ప్రతిభ ప్రైవేటు స్కూల్ దగ్గర నివసించే గృహాల మధ్యలోకి నీరు అధికంగా వచ్చి నిలబడి పోయింది. పోయే దారి లేక నిలబడిపోయింది. ఆ స్కూల్‌కు పోయే పిల్లకాయలు ఆ చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఆ నీరు పోయేలా చూడమని అక్కడ నివసించే జనం చెబుతున్నారు. రేపు స్కూల్ తెరిస్తే ప్లే కాస్ నుంచి 5వ తరగతి దాకా వచ్చేది చిన్న పిల్లలని, ఆ నీరు లేకుండా చూడమని ఆ బజారు భాగా లోతట్టు ఉందని, అటుగా పోయేదానికి ఎత్తుగా గ్రావెల్ తోలించి మరమ్మతులు చేయించాల్సిందిగా ఆ చుట్టు పక్కల నివాసం ఉండే జనాలు ప్రతిభ స్కూల్ హెడ్‌మాస్టర్, స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్‌తో ప్రమాదకరంగా ములమూడి, పొట్టెపాలెం కలుజులు



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** పాలకుల అశ్రద్ధ ప్రజలకు శాపంగా మారింది. తుఫాన్లు భారీ వర్షాలు సంభవించిన ప్రతి ఏటా కలుజుల్లో రాకపోకలు సాగించలేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇది ఎక్కడో కాదు నెల్లూరు– తాటిపర్తి మార్గంలో ఉన్న పొటేపాలెం కలుజు, ములుమూడి చెరవుఉ కలుజు. ఈ రెండు కలుజుల్లో వర్షాల సీజన్లో రాకపోకలు సాగించే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు, వామపక్ష పార్టీలు ఈ కలుజులపై బ్రిడ్జిలు నిర్మించమని ధర్నాలు కూడా చేపట్టారు. అయినా పాలకులకు కనువిప్పు కలగలేదు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు మరో సారి అవస్థలు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డ సందర్భాల్లో అధికారంలో ఉన్న నేతలు కలుజు వద్దకు వచ్చి మట్టి కట్టను మరో మారు పటిష్టం చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి మార్గం చూపలేకపోతున్నారు. ఈ మార్గంలో రెండు పుణ్య క్షేత్రాలను వేలాదిగా ప్రజలు నిత్యం సందర్శిస్తుంటారు. ఒకటి వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కాగా, రెండోది జొన్నవాడ కామాక్షితాయి ఆలయం ఉన్నాయి. అంతే కాక ఈ మార్గంలో ఉండే అనేక గ్రామాల నుంచి వేలాదిగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అనేక మంది నెల్లూరులో చిరు ఉద్యోగాలు చేసుకునే వారు సైతం ప్రతి రోజు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. వీరందరికి వర్షాకాలం వచ్చిందంటే గుండెల్లో గుబులు పుట్టుకుంటుంది. నీళ్ల దాటే క్రమంలో ఏమవుతుందో ఏమోనన్న బెంగతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తుంటారు. ఇకనైనా అధికారులు, నేతలు ఈ ప్రాంతాలను మరో మారు పరిశీలించి ఈ రెండు కలుజులపై శాశ్వతంగా బ్రిడ్జిలు నిర్మించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలంతా కోరుతున్నారు.

## 2029లో ఓటమి తప్పదనే భయంతోనే కాకాణి కల్లబొల్లి మాటలతో కాలక్షేపం

– కారుల్లో షికార్లు చేయడం కాదు.. కాలనీల్లోకి వస్తే వైసీపీ నేతల ఘన కార్యాలు తెలిసేవి

– మండల టీడీపీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు



**పొదలకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** 2029లో ఓటమి తప్పదనే భయంతోనే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ ంరెడ్డి కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు పేర్కొన్నారు. బుధవారం పొదలకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్లు వేసినా, కాలువల పనులు జరిగినా, సోమశిల నీళ్లు తెచ్చినా, ఎత్తిపోతల పథకం వచ్చినా, ఆస్పత్రులు కట్టినా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి పుణ్యమేనని అన్నారు. పరామర్శల పేరుతో పర్యటించిన కాకాణి నావూరుపల్లి ఎస్టీలతో రోడ్డుపై మాట్లాడటం కాదు, కారు దిగి కాలనీలోకి వెళ్లంటే వైసీపీ నేతల ఘన కార్యం తెలిసేదని ఎద్దేవ చేసారు. 2023లో 5 గిరిజనుల ఇళ్లకు సంబంధించిన బిల్లులు చేసుకుని ఈ రోజుకీ నిర్మాణం పూర్తి చేయలేదు కూటమి ప్రభుత్వం వచ్చాక వారి అక్రమాలను బయటపెడితే అప్పుడొచ్చి సున్నం పూశారన్నారు. సీఎస్ఆర్ నిధులతో అదనంగా ప్రతి ఇంటికి మంజూరైన రూ.15 వేలను కూడా గిరిజనులకు తెలియకుండా వైసీపీ నేతలే కొట్టేశారని విమర్శించారు. వైసీపీ నేతల నిర్వాకంతో ఇటీవల కూటమి ప్రభుత్వం గిరిజనులకు అదనంగా మంజూరు చేసిన నిధులు కూడా వారికి రాని పరిస్థితి నావూరుపల్లిలో రూ.20 లక్షలతో డ్రైన్లు నిర్మిస్తే ఈ రోజు చుక్కనీరు ప్రవహించే పరిస్థితి లేదన్నారు. తూర్పు నుంచి పడమటకు నీళ్లు ప్రవహించే పరిస్థితి ఉంటే కాలువలను రివర్స్‌లో వాలు పెట్టి కట్టి పనికిరాకుండా చేశారన్నారు. కారు దిగి ఊళ్లోకి వచ్చి చూస్తే వైసీపీ నాయకుల గొప్పతనం కనిపించేదన్నారు. ఎస్టీ కాలనీ మధ్యలో కూర్చుని మాట్లాడుకుంటే ఎవరి హయాంలో ఏ పనులు జరిగాయో తెలుస్తుందని తెలిపారు. సిమెంట్ రోడ్డు, బోర్లు, ఇంటింటికీ కుళాయిలు, కరెంటు లైన్లు ఎవరు వేశారనేది స్థానికులే చెబుతారు గిరిజనులకు ఇళ్లు కట్టించి వరండాలు కూడా వేయించామన్నారు. ఊళ్లలోకి వచ్చి తమ నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని నోటికొచ్చినట్టు దూషించడం కాదు, ఆయన చేపట్టిన అభివృద్ధి పనులను చూసి కనువిప్పు కలిగించుకో అని హితవు పలికారు. 2024లో 18 వేలకు పైగా ఓట్లతో ఓడిపోయిన తాను 2029లో మళ్లీ సోమిరెడ్డి చేతిలో 36 వేల ఓట్ల తేడాతో ఓడిపోతానని భయం కాకాణిని వెంటాడుతోందన్నారు. ఆ భయంతోనే చెప్పిన అబద్ధం చెప్పకుండా చెబుతున్నారని అన్నారు. కాకాణి కల్లిబొల్లి మాటలను ఆయన పక్కన, వెనుక ఉండే వారే నమ్మే పరిస్థితి లేదన్నారు. పొదలకూరు మండలంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చేసిన ప్రతి అభివృద్ధి పని ప్రజలకు తెలుసుని అన్నారు.

## కమ్మవారిపల్లిలో నిత్యావసర సరుకులు పంపిణీ



**అనంతసాగరం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపల్లి లో బుధవారం మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న 40కుటుంబాలకు గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య పెంచలయ్య నిత్యావసర సరుకులను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి మూడు కేజీల బియ్యం, వంట నూనె, కూరగాయలు అందించామని, సహకరించిన యువతకఉ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## పంటలను పరిశీలించిన ఉద్యానవనాధికారులు



**మర్రిపాడు , అక్టోబరు 29, ప్రభాతవార్త :** మొంధా తుఫాన్ కారణంగా పంటల పరిశీలనలో భాగంగా మర్రిపాడు మండలంలోని చుంచులూరు, పడమటినాయుడుపల్లి , పొంగూరు గ్రామాల్లో జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఎం.వి.సుబ్బారెడ్డి, కెవికె పెరియవరం శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాలు , సి.హెచ్. రాజశేఖర్ లు మిరప, బొప్పాయి పంటలను బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఉద్యానవనాధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మిరప , బొప్పాయి పంటలను పరిశీలించి నీరు ఉన్న దగ్గర నీటిని తీసివేయాలని, కాపర్ ఆక్సీక్లోరైడ్ కానీ లేదా రిడోమిల్‌గోల్డ్2గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని స్ప్రే చెట్ల మొదళ్ళ దగ్గర పోసుకొని కుళ్ళుతెగులు నివారించుకోవాలన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాలు మాట్లాడుతూ మొక్కలు బలంకోసం 13.0.45ను 5గ్రాములు లీటరు నీటికి కలుపుకొని స్ప్రే చేసుకోవాలన్నారు. అదే విధంగా వైరస్ నివారణ కోసం పసుపు, బులుగు అట్టలు ఎకరాకఉ 30పెట్టుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో విహెచ్ఎలు, విఎఎలు , రైతులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సంతకాల సేకరణ



**ఆత్మకూరు, అక్టోబరు29, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు బిసి కాలనీలో వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్ళి మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ వలన కలిగే నష్టాలనఉ వివరిస్తూ సంతకాలను సేకరించారు. పట్టణంలోని 5వ వార్డులో వైసిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు.

## శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో గోపూజ



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** గోవులను సంరక్షించి గోపూజ చేయడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్దిస్తాయని వీహెచ్‌పీ నేతలు పిలుపు నిచ్చారు. బుధవారం గోపాష్టమి సందర్భంగా మూలాపేట వేణుగో పాల స్వామి దేవస్థానంలోని గోశాలలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ భగవత్ స్వరూపమైన గోవులను భావితరాలకు ఉపయోగపడేలా సంరక్షించాలన్నారు. శశి అనే నెల్లూరు జాతికి చెందిన ఆవు ఈ సంవత్సరం బ్రెజిల్ దేశంలో 40 కోట్ల రూపాయల విలువ చేసే సంతతిగా నిలిచిందన్నారు. ఇది అరుదైన సంతతిగా గుర్తింపునిచ్చిందని వివరించారు. గోవుల యొక్క ప్రాముఖ్యతను విదేశాల్లో సైతం అందరూ గుర్తిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నేతలు పి.శశికుమార్, అప్పలం శ్రీధర్, ఏవీఆర్ మోహన్‌రావు, ఏవీ రాజేంద్రప్రసాద్, చిన్నరాం ప్రజాపతి, నున్నా సురేష్‌బాబు, గోవిందు అన్నపూర్ణమ్మ, బీజేపీ నేతలు మిడతల రమేష్, గంధవళ్ళ దశరధ రామయ్య, కందుకూరు శశికుమార్, చిత్రాపూర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం



**వింజమూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం స్థానిక మా శిలామణి వైద్యశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాల వైద్యాధికారి విశ్రాంత డీఎంఅండ్‌హెచ్ఓ కే.మాశిలామణి మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన తర్వాత బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాతం వస్తుందని ఊహించేవారు కానీ ప్రస్తుత యువకుల్లో కూడా ఆడ మగ తేడా లేకుండా బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని తెలిపారు. దీనికి కారణాలుగా పొగ తాగడం మద్యం సేవించడం బీపీ, షుగర్ కొలెస్ట్రాల్ నిద్రలేమి పని ఒత్తిడి, జంక్ ఫుడ్, నాన్ వెజ్ స్త్రీలలో ఓరల్ పిల్స్ వాడడం బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టడం రక్త నాళాలలో కొవ్వు పేరుకుపోవడం రక్తం సరఫరా నిలుచుకోవడం తదితర కారణాల వల్ల యువకుల్లో కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పై లక్షణాలు ఉన్న వెంటనే వైద్య అధికారిణి సంప్రదించి ఆయన సలహా మేరకు ఎన్ఆర్ఐ, సిటీ స్కాన్లు తదితర పరీక్షలు త్వరగా చేయించుకోవాలన్నారు. దీనిని గోల్డెన్ అవర్ అంటారు అన్నారు. వైద్యశాలలో త్రంబోసైటిస్ పరీక్షను నరాల సంబందిత న్యూరో సర్జన్ పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, వైద్య సిబ్బంది, మల్లిఖార్జున, శాంతి, కార్తీ, సుజిత్, హెప్సిబా, కీర్తన, షాలిని, విజయ్, ప్రేమలీల, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

## పొట్టెంపాడు గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి



**ముత్తుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలం పొట్టేంపాడు గ్రామంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఇటీవల పొట్టేంపాడు గ్రామ మాజీ సర్పంచ్ పల్లం రెడ్డి జనార్ధన్ రెడ్డి భార్య విజేత మృతి చెందగా ఆ కుటుంబన్ని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. పల్లం రెడ్డి విజేత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, పొట్టెంపాడు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **KADIYALA, MANOHAR**, S/o. Kondaiah, Resident of Dagadarthi Village, Dagadarthi, Mandal, SPSR Nellore District, A.P. hereby solemnly affirm that: May Daughter Name was Wrongly mentioned as **KADIYALA PAPA** instead of **KADIYALA MRUDULA.** Hence my daughter Name is **KADIYALA MRUDULA** for all purposes.

**CHANGE OF NAME**

**Duvvuru Vinay Reddy** (old name) S/o Srinivasul Reddy Ballavolu Villaga & Post - 524412 Chillakuru Mandalam Tirupathi District, AP. I have changed my name as Duvvru Vinayakumar Reddy (newname) S/o Srinivasul Reddy Hereafter **DUVVURU VINAY KUMAR REDDY** (New Name) S/o Srinivasul Reddy

## యూరియా పంపిణీ



**వింజమూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ ఐదవ సచివాలయ పరిధిలోని రైతులకు అవసరమైన యూరియా పంపిణీకి కార్డులను అందజేశారు. ఐదో సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ఏడీఏ శేషగిరి, ఏవో వాసు, తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డితో కలిసి రైతులకు ఏరియా కార్డులను అందజేసి యూరియా పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రైతులకు అవస రమైన యూరియాను అందజేస్తున్నట్లు తెలిపారు. వరి సాగు చేస్తున్న రైతులకు మూడు దఫాలుగా మూడు బస్తాలు ఎకరాకు అందజేస్తున్నామని తెలిపారు. అలాగే మెట్ట పంటలు సాగు చేసే రైతులకు ఎకరాకు ఒక బస్తా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని తమ పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలంలోని రైతులందరికి యూరియాను అందజేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహారిస్తూ రైతన్నల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అందుకే యూరియా కొరత లేకుండా రైతన్నలకు అందజేయాలని ఉద్దేశంతో ప్రతినిత్యం ప్రయత్నిస్తుందని తెలిపారు. అనంతరం కార్డులు పొందిన రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల కాలనీని చుట్టుముట్టిన వర్ష వర్షపు నీరు



**కావలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కావలి, ముసునూరు దివ్యాంగుల కాలనీ చుట్టూ నీరు చేరి కాలనీ మొత్తం జలమయం అయింది. దివ్యాంగులు ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఇళ్లలోకి నీరు చేరి ఇళ్లలోని వస్తువులన్నీ తడిచి పోవడం జరిగింది . మామూలు కాలంలోనే చిన్నపాటి వర్షానికి ఈ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు మిట్టలతో వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. వర్షాకాలంలో అయితే అసలు చెప్పనవసరం లేదు. ప్రతి సంవత్సరం ఈ విధంగా జరుగుతూనే వస్తుంది. ఎన్నోసార్లు దివ్యాంగులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్న వీరి సమస్యలు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. పాలకులు కాని అధికారులు కానీ ఈ కాలనీ తట్టుచూసింది లేదు. ఈ కాలనీలో సరైన రోడ్డు డ్రైనేజీ లేనందున నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వలన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. ఈ కాలనీకి విద్యుత్ సరఫరా అంతంత మాత్రంగా ఉన్నందున రాత్రులు విష సర్పలు కూడా సంచరిస్తూ ఉంటాయి. మోకాళ్ళ లోతు నీళ్ల రోడ్లపై ఉండటం వలన రాత్రులు ఎటు వెళ్లాలో దివ్యాంగులకు అర్థం కావడం లేదు. వర్షాకాలం వస్తే ప్రతి సంవత్సరము ఇదే విధంగా జరుగుతున్నది. రోడ్లపై తట్టడు మట్టిని వేసిన పాపాన ఇంతవరకు పోలేదు రోడ్లుకు మట్టిని వేసినట్లయితే ఈ దుస్థితి ఉండేది కాదు. సరిగా విద్యుత్ సరఫరా లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్తు స్తంభాలను వేయించాలని అదేవిధంగా కాలనీలో ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు. విద్యుత్తు, రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతి ఇంకనైనా కల్పించాలని దివ్యాంగులు ప్రాధేయపడుతున్నారు. అధికారులు ఈ కాలనీకి అన్నిసౌకర్యలు కల్పించాలని దివ్యాంగులు కోరుతున్నారు. వసతులు కల్పించినట్లయితే దివ్యాంగులకు ఇచ్చిన స్థలాలు చాలా ఖాళీగా ఉన్నాయని ఇల్లు సాంక్షన్ చేసినట్లయితే అందరూ ఇల్లు కట్టుకుంటారన్నారు. ఈ విషయాన్ని అధికారులు గ్రహించాలని కోరారు. గతంలో దివ్యాంగుల కాలనీకి వసతులు కల్పించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని, అధికారులను పలుమార్లు కోరడం జరిగిందని తెలియజేశారు. వికలాంగు మూడుచక్రాల వాహనాలు వెళ్లాలంటే రైలు కట్ట నుంచి పటమర వైపు కాలనీకి వెళ్లేంతవరకు విపరీతమైన గుంటలు ఉన్నాయని ఈ గుంతలలో పడి ఎన్నో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా మా సమస్యలను గుర్తించి కాలనీకి సౌకర్యాలు కల్పించాలని పాలకులను అధికారులను దివ్యాంగులు కోరుకుంటున్నారు. ఈ కాలనీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు కూడా ఈ కాలనీలో కాపురం ఉండటం విశేషం.

## భారీ వర్షాలకు కూలిన వృక్షం..కాసేపు స్థంబించిన రాకపోకలు



**రాపూరు, అక్టోబరు29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరు నుండి పెంచలకోనకు వెల్లే పాత రహదారిలో అంజనేయపురం వద్ద రోడ్డుకు అడ్డంగా భారీ వర్షాల కారణంగా బుదవారం తెల్లవారుజామున ఒక చెట్టు కూలిపోయింది. దీంతో ఉదయం చాలా సేపు ఈ దారిలో రాకపోకలు అగిపోయాయి. దీంతో పలవురు జాతియ రహదారిపై రాకపోకలు సాగించారు. విషయం తెలుసుకున్న రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్, ఏఎస్ఐ వెంకటేశ్వర రావు సంఘటనా స్థలానికి చేరుకోని రోడ్డుకు అడ్డంగా వున్న చెట్టును కోయించి పక్కకు తొలగించారు. దీంతో ఈ దారిలో యధావిదిగా రాకపోకలు కోనసాగాయి.

## తుఫాన్ బాధిత గిరిజనులకు పునరావాసం



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** మొంతా తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నరుకూరు గిరిజన కాలనీ ప్రజలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినరుకూరు యుపి పాఠశాలలో అక్టోబర్ 28వ తేదీ నుండి గిరిజన కుటుంబాలకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించబడుతున్నారు ఉదయం వారికి అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొణతం రఘుబాబు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అన్నం శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ ఆరికాటి వెంకటేశ్వర్లు, సాదేపల్లి చెన్నయ్య, గ్రామ ఆదికారులు వీ ఆర్ ఓ జనార్ధన్, సచివాలయ సిబ్బంది హరి, చిట్టిబాబు, పెంచలయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు గిరిజనుల భద్రత, ఆహారం, వసతి వంటి అంశాలను పర్యవేక్షిస్తూ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.

## మెంథా తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలి



**కావలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మెంథా తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. తుఫాన్ బాధితులను వెంటనే ఆదుకోవాలని ఎస్. మల్లి ఆధ్వర్యంలో కావలి ఆర్డిఓ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలియజేసి ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు జిల్లాలో మెంత తుఫాన్ కు గురైె తీర ప్రాంత గ్రామాలలోని యానాది కాలనీలో తదితర కాలనీలు కొన్ని దళిత వాడలు వారం నుండి ఇల్లు నీట మునిగి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఆహారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొన్ని కాలనీలు నీట మునిగి రాలేని పరిస్థితులలో వారు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం ఎన్నికల అప్పుడు బడుగు వర్గాలు గుర్తు ఉండటం జరుగుతుందని తెలియజేశారు. బోగోలు మండలం రామస్వామి పాలెం యానాది కాలనీ అంబేద్కర్ నగర్ కొండ బిట్రగుంట యానాది కాలనీ అల్లూరులోని వుడ్ హౌస్ పేట ఇస్తపల్లి దళితవాడ బిఎంఆర్ యానాది కాలనీ ఇందుకూరుపేట కాలనీలో మరియు కావలి మండల తీర ప్రాంత యానాది కాలనీలో నీటమునికి ఆహారం తయారు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలియజేశారు. 15 రోజుల నుండి వర్షం ఆగకుండా పడుతుందని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు నష్టపరిహారం అంచనా వేసి ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు పదివేల రూపాయల డబ్బులు ఇవ్వాలని తెలియజేశారు. నీరు పోయేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యానాది సంఘం జిల్లా అధ్యక్షులు బాపట్ల సత్యవతమ్మ, వాసు, పొట్లూరు దీప్తి తదితరులు పాల్గొన్నారు.




## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా జరుపుకోవాలని పిలుపు

**వి.ఎస్.యు వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసులు**




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలంటూ విఎస్‌యు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ నెల 31వ తేదీ నెల్లూరు నగరంలో, అలాగే నవంబర్ 7వ తేదీ కావలిలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం నాడు మేర యువ భారత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎస్‌యు వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసులు, రిజిస్ట్రార్ సునీత, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా.అల్లం ఉదయ్ శంకర్, యూనివర్సిటీ ప్రొఫెసర్డా వెంకట సుబ్బారెడ్డి, కమ్యూని కేషన్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ ఉదయం నెల్లూరు విఆర్‌సి వద్ద నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించనున్నాము. ఈ పాదయాత్రలో విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొని ఐక్యతా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి అని తెలిపారు. తదుపరి రిజిస్ట్రార్ డా.సునీత మాట్లాడుతూ పటేల్ త్యాగాలు, నాయకత్వం దేశ ఐక్యతకు పునాది వేశాయి. యువత ఆయన స్ఫూర్తిని అనుసరించాలని అన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు మాట్లాడుతూ – సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా సూత్రాలను పాటించడం ద్వారా యువత దేశాభివృద్ధికి దోహదపడాలి. విఎస్‌యు తరపున అన్ని కళాశాలల్లో పటేల్ జయంతిని ఘనంగా నిర్వహిస్తాం అని ప్రకటించారు.




## లోతట్టు గ్రామాల్లో డ్రైనేజ్ సదుపాయాలు కల్పిస్తాం కోవూరు ఎమ్మెల్యే



**విడవలూరు,అక్టోబర్ 29 ప్రభాతవార్త :** ముంతా తుఫాను వలన రాష్ట్ర ప్రజల పరిస్థితులను ఎప్పటి కప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షిస్తూ అధికార యంత్రాంగాన్ని, పార్టీ క్యాడర్ను సమయాతం చేయడం వల్ల తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. మండల ంలోని గాదెలదిన్నె పంచా యతీ లోతట్టు కాల నీని ప్రజల బాగోగులు గురించి పరామర్శించే కార్యక్రమానికి ఎమ్మెల్యే రావడంతో పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్ట కాలంలో ప్రజలకు అండగా ఉండాలని లక్ష్యంతో వరద ప్రభావిత గ్రామాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. అలాగే లోతట్టు ప్రాంతాలలో మెరుగైన డ్రైనేజ్ వసతులు ఏర్పాటు చేస్తానని హామీ యిచ్చారు. మొంధా తుఫాను సందర్భంగా భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా అధికారులతో కలిసి గ్రామాలలో సహాయక చర్యలు పర్యేక్షించిన నాయకులను ఆమె ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలతో మమేకమై పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని గ్రామస్థులకు హామీ యిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు రెడ్డి, తహశీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ నగేష్ కుమారి, జెడ్పిటిసి లక్ష్మయ్య, సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శేషయ్య, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు దిలీప్ కుమార్,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు రఘురామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,దినేష్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని సాల్మాన్‌పురం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లు రఘురామిరెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,ఆయన తనయుడు ఎపిఇఎంసిఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతురఘురామిరెడ్డి మృతి చెందడం చాలా బాధగా ఉందన్నారు. రఘురామిరెడ్డి మాతో అనేక సంవత్సరాలు రాజకీయాలలో పయనించారని అన్నారు. రఘురామిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శి ంచారు. వారి కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడ్ని పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామర మడుగు గ్రామానికి చెందిన వైసిపి నాయ కులు వెల్లంపల్లి సునీల్ మాతృమూర్తి విజయలక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దామరమడుగులో వారి స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్,వైసిపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, బుచ్చిరెడ్డిపాళెం మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, వైసిపి రైతు విభాగం జిల్లా కార్యదర్శి మన్యం నాగేంద్ర, కౌన్సిలర్లు యానాదిరెడ్డి, మోర్ల భరత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కుట్ర పూరితంగానే ఒక దినపత్రికలో రాతలు రాశారు



**దగదర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలోని మాలేపాటి స్వగృహం నందు బుధవారం ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాలేపాటి రవీందర్ నాయుడు, మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడైన మాలేపాటి లోకేష్ నాయుడు కొంత మంది నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ కావాలని కుట్ర పూరితంగా ఒక దినపత్రికలో రాతలు రాశారని మాలపాటి సుబ్బానాయుడు నేను 30 సంవత్సరాల నుంచి స్నేహితులమని ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హాస్పిటల్లో ఉన్నప్పుడు వెంటిలేషన్ తీసేస్తే రెండు గంటల్లో ఊపిరాడక మరణిస్తాడు అని వైద్యులు చెప్పారని అందుకొని ఆయన బాధచూడలేక మేము వారి బంధువుల వెంటిలేషన్ తీయకుండా ఏమైనా తిరిగి కోల్కుండాడని అనుకున్నామని, ఈ పత్రిక వాళ్ల వారికి ఇష్టం వచ్చినట్లు రాయటం సబబు కాదని ఎప్పటి నుండో ఆ పత్రికకు నా మీద చాలా వార్తలు వారి ఇష్టం వచ్చినట్లు పెట్టినారని ఉన్నది ఉన్నట్లు వార్తలు రాస్తే మంచిదని రేపు మాలేపాటి సుబ్బానాయుడు ఆయన అన్న కొడుకు అయినా బానుచందర్ అంత్య క్రియలు పెట్టుకుని ఈ రోజు ప్రెస్ మీట్ పెట్టడం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. మాలేపాటి లోకేష్ మాట్లాడుతూ ఒక దినపత్రికలో వచ్చిన కథనాలు నమ్మవద్దు మమ్మల్ని ఎవరు భయభ్రాంతులకు గురి చేయలేదు. ఓటీపీల కోసం ఎవరు మా కుటుంబంపై కానీ, నాపై కానీ ఒత్తిడి చేయలేదు. ప్రలోభాలకు గురి చేయలేదు. వాస్తవాలు తెలుసుకోకుండా ఓ దినపత్రిక హద్దులు మీరు మా కుటుంబంపై కట్టు కథనాలు వ్రాస్తోందని అన్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధలో మేం ఉన్నాం. అవాస్తవాలు వ్రాసి బాధించవద్దని మీడియా ముఖంగా కోరుతున్నాం. అవాస్తవ ప్రచారాలకు తెర దించాలనే ఉద్దేశంతో పుట్టెడు దు:ఖంను దిగమ్రింగి మీడియా మిత్రులకు వాస్తవాలు తెలియజేస్తున్నాము అన్నారు.

**మాలేపాటి లోకేష్ నాయుడు మాట్లాడుతూ** మా తండ్రి మాలేపాటి సుబ్బానాయుడు సుబ్రహ్మణ్యం నాయుడుతో కలిసి 3 ఏళ్ల క్రితం బుచ్చి పంచాయతీలో ని రేబాల వద్ద గల ఇస్కపాలెంలో భూములు కొన్నారు. సంబంధిత భూమిని అభివృద్ది చేసేందుకు వేణుగోపాల్‌రెడ్డి, నర్రా శ్రీధర్ ముందుకు వచ్చారు. సంబంధిత జీపే హక్కులను ఆనాడే(3 ఏళ్ల క్రితమే) వారికి ఇవ్వడం జరిగింది. మా తండ్రి సుబ్బా నాయుడు ఇస్కపాలెం భూముల గురించి మా తో పలుమార్లు చర్చించారు. మా తండ్రి గతంలో మాకు ఇచ్చివున్న సూచనల మేరకు ఇప్పుడు మేము నడుచుకున్నాం. జీపే హక్కులను మా తండ్రి సుబ్బానాయుడు డెవలపర్స్ వేణుగోపాల్‌రెడ్డి, నర్రా శ్రీధర్‌కి ఇచ్చి ఉన్నారు. ఆవిషయం పలు సందర్భాల్లో మాకు చెప్పి ఉన్నారు. డెవలపర్స్ వేణుగోపాల్‌రెడ్డికి, నర్రా శ్రీధర్‌కి జీపే హక్కులు ఉన్నాయి. అందుకు అనుగుణంగానే ఓటీపీలు చెప్పాను, మా కుటుంబంపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఇకపై మా పై కథనాలు వ్రాసేటప్పుడు వాస్తవాలు తెలుసుకుని వ్రాయాలని కోరుతున్నాం.

**– మాలేపాటి రవీంద్రనాయుడు మాట్లాడుతూ** ఓ దినపత్రికలో కథనాల్లో ఒక్క శాతం నిజం లేదు. అవి పూర్తిగా విషపు వ్రాతలు, ఆ పత్రిక కథనాలను ఎవరు నమ్మవద్దు. ఆ దినపత్రికలో వచ్చింది చెప్పింది. వ్రాసింది అంతా అబద్దమే. బీద కుటుంబంతో మా కుటుంబానికి 30 ఏళ్ల అనుబంధం ఉంది. మా మనసులను ఆ పత్రిక వేరు చేయలేదు. ఆత్మీయులను కోల్పోయిన బాధలో మేము ఉంటే ఓ పత్రిక ఇలా బురద చల్లడం బాధేస్తోందని అన్నారు. ఆసుపత్రిలో ఆస్తులు బదలాయింపు జరిగిందని వ్రాసిన రాతలు దుర్మార్గం అని అన్నారు. నారా లోకేష్ ఆసుపత్రికి వచ్చారు, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. నిత్యం అందుబాటులో ఉన్నారని చెప్పారు. వీరితో పాటు టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్యం, తాగునీటి భద్రతకు జాగ్రత్తలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 29,ప్రభతవార్త :** ముంతా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో తాగునీటి వనరులు కలుషితం అయ్యే అవకాశముందని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రజలకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**– ప్రజలు తమ ఆరోగ్యానికి పాటించాల్సి న సూచనలు**

తాగునీటిని తప్పనిసరిగా మరిగించి, చల్లార్చి తాగాలి నీటిని మూతలతో కప్పి ఉంచాలి, వర్షపు నీరు కలిసిన బావుల నీరు తాగకూడదు, భోజనం ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలి దోమతెరలు, కాయిల్స్ వాడాలి దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఇంటి ముందు గుంతలు, టైర్స్, కొబ్బరి చిప్పలు లాంటి వాటిల్లో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ఇళ్ల చుట్టుపక్కల నిల్వ నీరు లేకుండా, చెత్త, కాలువలను శుభ్రపరచాలి తాజాగా వండిన ఆహారం మాత్రమే తీసుకోవాలి జ్వరం, విరేచనాలు, వాంతులు, టైఫాయిడ్ వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత, ఆరోగ్య చర్యలకు సహకరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల కోరారు. జిల్లా యంత్రాంగం తాగునీటి వనరుల శుద్ధి, దోమల నియంత్రణ వంటి చర్యలను చేపడుతోంది. జిల్లా ప్రజల ఆరోగ్యం రక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం అని జాగ్రత్తగా ఉండండి సురక్షితంగా ఉండండి అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్‌లకు నివాళులర్పించిన పోలంరెడ్డి



**దగదర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి బుధవారం మాలేపాటి రవీంద్ర నాయుడుని, వారి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించారు. మాలేపాటి సుబ్బా నాయుడు, మాలేపాటి భానుచందర్ చిత్రప టాలకు నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటి ంచారు. వారు లేని లోటు ఎప్పటికి తీర్చలే నిదని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.వారితో పాటు దగదర్తి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గిరిజనుల ఇళ్లను పున: నిర్మిస్తాం ఎమ్మెల్యే

### సిఎం నిరంతర పర్యేక్షణతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది



**విడవలూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు మరియు నాయకులు ముంపు గ్రామ వాసులను సురక్షిత ప్రాతాలకు తరలించడం వల్ల ప్రాణ నష్టం నివారించగలిగామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో ఎస్టీ కాలనీలో మొంధా తుఫాను ధాటికి కూలిపోయిన ఇళ్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పరిశీలించారు.44 కుటుంబాలకు చెందిన 100 మందికి పైగా గిరిజనులు ఆశ్రయం పొందుతున్న పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ముంపుకు గురయ్యే అవకాశం వున్న గిరిజన కాలనీ వాసులను అధికారులు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా తరలించడంతో ప్రాణ నష్టం తప్పిందన్నారు. పరస్పర సమన్వయంతో పని చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టిన అధికారులు మరియు నాయకులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.కూలిపోయే దశలో వున్న పార్లపల్లి గిరిజన కాలనీ ఇళ్ల దుస్థితి గురించి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా గిరిజనుల ఇళ్ల పునర్నిర్మాణానికి ప్రభుత్వం సమ్మతించిందని తెలిపారు. గిరిజన కాలనీ పునర్నిర్మించే వరకు వారికి తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేస్తామన్నారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం 3 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ వంట నూనె కిలో ఉర్లగడ్డలు మరియు కిలో ఎర్రగడ్డలు అందచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు సిఐ సురేంద్రబాబు,హౌసింగ్ ఎఇ వెంకటేశ్వర్లు రెడ్డి, తహశీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ నగేష్ కుమారి, విడవలూరు ఎస్సై పి.నరేష్ పార్లపల్లి సర్పంచ్ రామిశెట్టి స్వాతి, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు తాత బాలకృష్ణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు మరియు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**కావలి రూరల్ మండల పరిధిలో తుఫాను,వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పర్యటించి ప్రజలను పరామర్శించడం జరిగింది. రుద్రకోట పంచాయతీ గుమ్మడిబొందాల గ్రామంలో వాగు ఉధృతి కారణంగా రాకపోకలు నిలిచిపోయి నందున ట్రాక్టర్ పై వాగు దాటి, బైక్ పై గ్రామంలోకి చేరుకోవడం జరిగింది.అవసరమైన సహాయ చర్యలు వెంటనే చేపట్టాలని అధికారు లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఆనెమడుగు పంచాయతీ ఆకుతోట గిరిజన కాలనీలో పర్యటించడం జరిగింది. చెరువుల నీరు ఇళ్లలోకి చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేయడం జరిగింది .కావలి మండలం మున్నంగిదిన్నె గిరిజన కాలనీలో ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పడం జరిగింది.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.సర్వాయిపాలెం,తాగేటివారిపాలెం గ్రామాల్లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.రాముల వారి దేవాలయంలో నీరు చేరడంతో తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది.ముద్దురుపాడు టిడ్కో ఇళ్లను పరిశీలించి ప్రజలకు భరోసా కల్పించారు. తుఫాన్ కు ఎవ్వరూ భయపడవద్దని కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావలి రూరల్ పోలీస్ స్టేషన్ ఈయన స్పెక్టర్ జి రాజేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముస్లీం మైనార్టీ కార్పొరేషన్ సమావేశం



**చేజర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త :** విజయవాడలో ఒ ప్రవేటు హోటల్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ పాలక వర్గ సమావేశం రాష్ట్ర ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా చేజర్ల మండలానికి చెందిన రాష్ట్ర ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ షేక్ సల్మాషరీన్ సమావేశానికి హాజరైయ్యారు. ముందుగా రాష్ట్ర ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బొక్కే అందజేశారు. అనంతరం షేక్ సల్మా షిరిన్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో ముస్లీం మైనార్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధిక ప్రాధన్యత ఇస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సూపర్ సిక్స్ పథకాలలో ఎక్కువ శాతం ముస్లీం మైనార్టీలు లబ్ది పొందుతున్నారని అన్నారు. పేద ముస్లీం మైనార్టీలకు ఫైనాన్స్ ద్వారా చేపట్టాల్సి న ఆర్థిక చేయూత గురించి మొదటి సమావేశంలో చర్చించారు. తనకు ఈ పదవిని అందచేయుటకు సహాయ సహకారాలు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వనర్ షేక్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు అందుకున్న విబిఆర్



**నెల్లూరు, అక్టోబరు29 ప్రభాతవార్త విద్య :** శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానం పునఃప్రతిష్ట మహోత్సవానికి నెల్లూరుకు విచ్చేసిన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నరామనుజ జీఆర్ స్వామి వారిని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ మాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డితో కలిసి దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. శ్రీ వేణుగోపాల స్వామి ఆయనపునఃప్రతిష్ట ఏర్పాట్లను స్వామి వారికి వివరించి కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ముక్కాల ద్వారకానాథ్



**నెల్లూరు, అక్టోబరు29 ప్రభాతవార్త విద్య :** ప్రకాశం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్13 బాలబాలికల బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలైన నెల్లూరు కు చెందిన క్రీడాకారులు విర్షిత్, మహీధర్‌రెడ్డి, లలితారెడ్డిలను బుధవారం నగరంలోని స్థానిక నవాబుపేటలోని సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రాష్ట్రస్థాయిలోవిజేతలుగా నిలిచిన క్రీడాకారులు డిసెంబరు 13నుండి 16 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే పోటీల్లో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించటం సంతోషంగా ఉందన్నారు.అలాగే వీరు రానున్న పోటీల్లోకూడా విజేతలుగా నిలువాలని ఆకాంక్షించారు. ఉత్తమ శిక్షణ ఇచ్చిన కోచ్ వెంకటేష్‌ను ముక్కాల ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాలను ఆదుకోవాలి



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మొంథా తుపాన్ కారణంగా కురిసిన వర్షాలకు చేనేత కార్మికులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారని రాష్ట్ర పద్మశాల కార్పోరేషన్ డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామి పేర్కొన్నారు. మగ్గాల గుంటలలోకి నీరు చేరడంతో చేనేత కార్మికులు పనిసాగక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మగ్గాల మీద ఉన్న నేతలు జారీ,పట్టు,నూలు,అన్ని తడిచి పాడైపోయాయి.నష్ట పోయిన చేనేత కుటుంబాలకు ఒక్కోక్క కుటుంబానికి 20 వేలు నష్టం వాటిల్లింది. వర్షం ఆగిపోయినా పదిరోజులు పనులు చేసేందుకు వీలు ఉండదు. అలాగే పడుగులు చేసేవారు జరితోడే వాళ్ళు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.ఈవిషయాన్ని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు.

## మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్‌లకు నివాళులర్పించిన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ రాయపాటి



**దగదర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ బుధవారం ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి వచ్చి మాలేపాటి రవీంద్రనాయుడు, వారి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించడం జరిగింది. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు నివాళులు అర్పి స్తూ శ్రద్ధాంజలి ఘటించారు. మాలేపాటి భానుచందర్ కుమారుడిని లాలిస్తూ మహిళ కుటుంబ సభ్యులు పలకరిస్తూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వీరితో పాటు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, టీడీపీ మండ నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రతిష్టాత్మకంగా నక్ష ప్రాజెక్టు సర్వే

### డివిజన్లవారిగా టౌన్ ప్లానింగ్ , రెవెన్యూ సిబ్బందిలతో సర్వే బృందాలు



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 29, ప్రభాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో పట్టణ ప్రణాళిక విభాగం, రెవిన్యూ అధికారులతో నక్ష ప్రాజెక్టుపై సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నక్ష సర్వే ప్రాజెక్టు నిర్వహణలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే ఫీల్డ్ సర్వే టీం లను పర్యవేక్షించేందుకు డివిజన్ల వారీగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల బృందాన్ని కేటాయించినట్లు తెలిపారు.ఫీల్డ్ సర్వే టీం ల ద్వారా ప్రతిరోజు వార్డు పరిధిలో ప్రభుత్వ/ ప్రైవేటు 30 భవనాలకు గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే నిర్వహించి ఆన్లైన్లో వెక్టరైజేషన్ పనులను పూర్తిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. నక్ష ప్రోగ్రాం నిర్వహణకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి, దైనందిన పురోగతి నివేదికలను ప్రతిరోజు డిప్యూటీ సిటీ ప్లానర్ కు, తద్వార డైరెక్టర్ మున్సిపల్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,వడ్డేశ్వరం వారికి రిపోర్ట్స్ సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, టి.పి.ఓ లు, సర్వేయర్ కామేశ్వరరావు, రెవిన్యూ అధికారులు,ఇన్స్పెక్టర్లు,రెవెన్యూ అధికారులు, నక్ష బృందం వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నదీ పరివాహక లోతట్టు ప్రాంతాలలో కమిషనర్ పర్యటన

### స్థానికులకు ఆహారం , మంచి నీరు సప్లై



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 29, ప్రభాత వార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక వెంకటేశ్వ రపురం ప్రాంతంలోని నదీ పరివాహక లోతట్టు ప్రాంతాలలో బుధవారం పర్యటిం చారు. నిన్న కురిసిన భారీ వర్షాలకు ఇళ్లల్లోకి నీళ్లు చేరిన ముంపు ప్రాం తాలలో కమిషనర్ పర్యటించి మోటార్ల సహా యంతో నీటిని తోడివేసే పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షిం చారు. స్థానికంగా ఉన్న ప్రజలకు నాణ్యమైన తాగునీరు, ఆహారం అందించేలా చర్యలు తీసుకున్నారు.వరద ప్రాంతాలకు గురైన ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పిస్తున్నామని కమిషనర్ తెలియ జేశారు.డివిజన్ వ్యాప్తంగా డ్రైనేజీ కాలువల పూడికతీత పనులను చేపట్టి వరద నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.